9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015

పేపర్లో ప్రకటనల
కొరకు సంప్రదించండి
నెం: 94406 62699
www.rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 52, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 18- ఆదివారం 24, సెప్టెంబర్-2017

# నర్మదా డ్యామ్ ప్రారంభోత్సవం నేడు

**కెవ్డియా:** సుదీర్ఘ నిరీక్షణ అనంతరం సర్దార్ సరోవర్ నర్మదా డ్యామ్ ప్రాజెక్టు పూర్తయ్యింది. గుజరాత్‌లోని కెవ్డియాలో 138.68 మీటర్ల ఎత్తున నిర్మితమైన ఈ డ్యామ్‌ను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. సెప్టెంబరు 17న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం ఇభోయి- వడోదరలో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ డ్యామ్ ప్రారంభోత్సవాన 10-15 నిమిషాలపాటు గేట్లు తెరవనున్నారు. దీంతో 30 వేల క్యూబిక్కుల సాగునీరు అందనుంది.

ఈ డ్యామ్ నర్మదా నదిపై నిర్మించిన 30 డ్యామ్‌లలో ఒకటి. ఈ డ్యామ్ పూర్తిగా నిండితే గుజరాత్ రాష్ట్రానికి 6 సంవత్సరాల పాటు తాగు, సాగునీటి అవసరాలకు కొరత ఉండదు. ఈ డ్యామ్ నిర్మాణాన్ని 1945లో సర్దార్ పటేల్ ప్రారంభించారు. 1961లో అప్పటి ప్రధాని నెహ్రూ ఈ డ్యామ్‌కు శంకుస్థాపన చేశారు. ముంబైకి చెందిన ఇంజనీర్ జమ్షేడ్‌జీ .. సర్దార్ సరోవర్ డ్యామ్ నిర్మాణానికి ప్లానింగ్ చేశారు. ఈ డ్యామ్ నిర్మాణం ప్రారంభం కావడానికి 15 సంవత్సరాలు పట్టింది. 1961 ఏప్రిల్ 15న అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ డ్యామ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 56 సంవత్సరాల పాటు సాగిన ఈ డ్యామ్ నిర్మాణానికి సుమారు 65 వేల కోట్ల ఖర్చయ్యాయి. ఈ డ్యామ్ వలన గుజరాత్‌కు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.




## కాకినాడ మేయర్ పావని



**తూర్పుగోదావరి:** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిపై ఉత్కంఠకు తెరపడింది. మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ, కార్పొరేటర్లు చర్చించి నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేశారు. దీంతో సీఎం సూచన మేరకు సుంకర పావనిని మేయర్‌గా ఎంపిక చేశారు. డిప్యూటీ మేయర్‌గా సత్తిబాబును ఎన్నుకున్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పావని 28వ డివిజన్ నుంచి గెలుపొందగా, 2వ డివిజన్ నుంచి సత్తిబాబు విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వం కాపులకు అండగా ఉందనే అభిప్రాయాన్ని కలిగించేందుకు అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం మేయర్ అభ్యర్థిగా సుంకర పావని పేరును అధికారికంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 30ఏళ్ల తర్వాత తెలుగుదేశం పార్టీ కాకినాడ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ప్రాధాన్యత లభించింది. మొత్తం 50 డివిజన్లు ఉన్న కాకినాడ నగరపాలక సంస్థలో 48 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. అందులో తెదేపా 39 చోట్ల పోటీ చేసి 32 స్థానాల్లో విజయం సాధించగా.. మిత్రపక్షం భాజపా 9 డివిజన్లలో పోటీ చేసి మూడు చోట్ల గెలిచింది.

## 19న నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



**కర్నూలు:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 19వతేదీన జిల్లాలోని నంద్యాల పట్టణంలో పర్యటించనున్నారు. నంద్యాల అసెంబ్లీ స్థానానికి ఇటీవల ఉప ఎన్నిక జరగడం, తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే... నంద్యాల ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కృతజ్ఞతలు తెలిపేందుకుగానూ ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాలకు విచ్చేస్తున్నారని తెలిసింది. అంతేగాక నంద్యాల పట్టణంలో కోట్లాది రూపాయలతో ఆయా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటిని సీఎం పరిశీలించనున్నట్లు కూడా సమాచారం. ఇదిలా ఉండగా... 19వతేదీన ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో శనివారం ఎమ్మెల్సీ ఫరూక్, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు.

## అమరావతి టు సింగపూర్ పర్యటనావకాశం




**అమరావతి :** రాజధాని రైతులకు సీఆర్‌డీఏ సింగపూర్ పర్యటనా అవకాశం కల్పిస్తోంది. అక్కడి రాజధాని నిర్మాణం ఎలా జరిగిందనేదానిపై అధ్యయనం జరుపడానికి వీలుగా సీఆర్‌డీఏ ఈ ఏర్పాట్లు చేసింది. రాజధానికి భూములిచ్చిన రైతులు సింగపూర్ ప్రయాణ ఖర్చులు పెట్టుకుంటే అక్కడి ఖర్చులు సీఆర్‌డీఏ భరిస్తుందన్నారు. ఆసక్తిగలవారు తమ పేర్లను దగ్గర్లోని సీఆర్‌డీఏ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### జనవరి 1 నుంచి విజయవాడలో

## ప్లాస్టిక్ కవర్ల నిషేధం

**రాజధాని వార్తలు, ప్రతినిధి విజయవాడ :** నగరంలో 2018 జనవరి ఒకటో తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మేయర్ కోనేరు శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. స్వచ్ఛ విజయవాడగా రూపొందాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలంటూ 47వ డివిజన్ కార్పొరేటర్ గండూరి మహేష్ చేసిన ప్రతిపాదనకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మేరకు జనవరి ఒకటో తేదీ నుంచి అన్ని కవర్లను పూర్తిగా విషేధించాలని తీర్మానించారు.మూడు నెలల వ్యవధిలో వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు.



రోహింగ్యా ముస్లింలపై కేంద్రం వైఖరిని నిరసనగా గుంటూరు జిన్నాటవర్ సెంటర్ వద్ద శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

### ఆర్టీసీ దసరా

# బాదుడు

- ప్రత్యేకం పేరిట 50 శాతం అదనం
- అన్ని రూట్లలోనూ దోపిడీ
- లబోదిబోమంటున్న ప్రయాణీకులు



**రాజధాని వార్తలు, ప్రతినిధి- విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ప్రయాణికులను పిండుకుంటోంది. సామాన్య ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపి పండుగ చేసుకుంటోంది. సాధారణంగా హైదరాబాద్- విజయవాడ మధ్య దసరా సెలవుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి టికెట్ ధరపై 50 శాతం వసూలు చేయడం ఆర్టీసీ దోపిడీయే అని ప్రయాణీకులు వాపోతున్నారు. హైదరాబాద్‌పాటు శ్రీకాకుళం విజయనగం, విశాఖపట్నం, కాకినాడ అమలాపురం తిరుపతి, కడప, కర్నూలు, చెన్నై బెంగుళూరు వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా నడుపుతోంది. ఈనెల 29, 30ల్లో దసరా సెలవులురాగా, అక్టోబరు 1 ఆదివారం 2న గాంధీ జయంతి రావడంతో వరుసగా నాలుగు రోజూలూ సెలవులు రావడంతో అనేక మంది కటుంబాలతో కలసి సొంత ఊళ్లకు బయలుదేరుతున్నారు. ఇదే అదనుగా భావించిన ఆర్టీసీ ప్రత్యేక బస్సులంటూ పేర్కొంటూ 50 శాతం అదనంగా వసూలు చేస్తోంది. ఏలూరు. గుంటూరు, వినుకొండ, రాజమండ్రి, నెల్లూరు తదితర ప్రాంతాలకు కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంపై ప్రయాణీకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చివరకు విజయవాడ నుంచి

- మిగతా 2 లో

### ఉల్లి రైతుల

# కన్నీరు




- అప్పుల్లో రైతాంగం
- ఈజిప్టు దిగుమతులే కారణం

**కర్నూలు :** ఆరుగాలం శ్రమించి,వర్షాలు సకాలంలో కురవాలని, వరదల నుంచి రక్షించాలని, పంట దిగుబడి చేతికందాలని ముక్కోటి దేవతలకు మొక్కుకున్న రైతులు పంట దిగుబడి చూసి సంతోషించేలోపే మార్కెట్ల మాయాజాలంతో కన్నీరుమున్నీరవుతున్నారు. నిన్నటివరకు గుంటూరు మిర్చిరైతులు, ఇప్పుడు ఉల్లిరైతులు త్రీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లిసాగులో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 2015లో మంచి గిట్టుబాటు ధర రావడంతో, 2016లో కూడా రైతులు ఇదే పంట వేశారు. సుమారు 10వేల హెక్టార్లలో పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈజిప్టు నుంచి కేంద్ర ఉల్లిని దిగుమతి చేసుకోవడం వల

- మిగతా 2 లో





స్వచ్ఛతా సేవా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న సీఎంచంద్రబాబునాయుడు, (ఇన్‌సెట్ లో స్వచ్ఛతా బ్రాండ్ అంబాసిడర్ విద్యా కన్నా)

# 'స్వచ్ఛతే సేవ' ప్రారంభించిన సీఎం

**రాజధాని వార్తలు, ప్రతినిధి అమరావతి :** దేశంలోనే అందమైన, పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్15 నుంచి ఆక్టోబర్ 2 వరకూ ప్రకటించిన 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమాన్ని సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ బ్రాండు అంబాసిడర్లు విద్యాకన్నా, గజల్ శ్రీనివాసరావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అక్టోబర్ 2న పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలను బహిరంగ విసర్జన రహిత (ఓడీఎఫ్) జిల్లాలుగా ప్రకటించనున్నామని, వచ్చే ఏడాది మరో 5 జిల్లాలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 12,918 గ్రామాల్లో 4,000 గ్రామాలను ఓడీఎఫ్‌గా ప్రకటించామని వచ్చే రెండేళ్లలో మిగిలిన గ్రామాలనూ ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

### విద్యార్థులకు బిరుదులు, గ్రేస్ మార్కులు

స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో బాగా పాల్గొన్న విద్యార్థులకు 'స్వచ్ఛ' సేన బిరుదుతో పాటు గ్రేస్ మార్కులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 17 రోజుల పాటు జరిగే 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమంలో ర్యాలీలు, అవగాహన సదస్సులు. పోటీలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ, పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి లోకేశ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు నచ్చని నార్మన్ ఫోస్టర్ డిజైన్లు

**రాజధాని వార్తలు, ప్రతినిధి అమరావతి :** రాజధాని నిర్మాణం కోసం ఆర్కిటెక్చర్ రంగంలో అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన నార్మన్ ఫోస్టర్ రూపొందించిన డిజైన్లు సీఎం చంద్రబాబు కు నచ్చడంలేదు. ఇప్పటివరకు ఐదారు డిజైన్లు వారు చూపించినప్పటికీ, ప్రతి దానిలో ఏదో ఒకటి లోపం ఎత్తిచూపుతూ మరింత మెరుగైన డిజైన్లకు ఆదేశించారు. ఈనెల30వ తేదీ దసరా పండుగ సందర్భంగా శాశ్వత రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో నార్మన్ ఫోస్టర్ ప్రతినిధులు డైమండ్ ఆకారంలో అసెంబ్లీ, స్థూపం ఆకారంలో వున్న హైకోర్టు భవనాల డిజైన్లను అందజేశారు. ఈ డిజైన్లపై ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని, అందువల్ల మరింత సమయం తీసుకుని అత్యద్భుతమైన డిజైన్లు రూపొందించాలని సూచించారు. ప్రపంచంలోని తొలి 10 అత్యుత్తమ భవంతుల నిర్మాణాలను స్ఫూర్తిగా తీసుకుని వాటిని తలదన్నే రీతిలో ఆకృతులు తయారుచేయాలని మార్గదర్శనం చేశారు. సీఆర్‌డీఏలో పనిచేస్తున్న ఆర్కిటెక్టులు, రాష్ట్రంలో పేర్కొందిన ఆర్కిటెక్టులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి డిజైన్ల రూపకల్పనలో ఫోస్టర్ బృందానికి సహకరించాలని సూచించారు. తెలుగు చలనచిత్ర దర్శకుడు రాజమౌళిని లండన్ పంపించి ఆకృతుల తయారీకి ఫోస్టర్ సంస్థకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా చూడాలన్నారు.



రాజధాని వార్తలు

కలం

## మాహిష్మతీ సెట్టింగ్‌పైనే మోజు

సమైక్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చిత్రపరిశ్రమలో 40 ఏళ్లు ఏకచత్రాధిపత్యం వహించి రాజకీయాల్లోకి వచ్చినా ఆయన హావభావాలు మాత్రమే కాస్త సినిమా పరిశ్రమకు దగ్గరగా ఉండేవని సీనియర్ జర్నలిస్టులు చెబుతారు. హైదరాబాదులో శిధిలావస్థకు చేరుకున్న సచివాలయ భవనాలను చూసి పరితపించి నూతన భవనాలను కట్టించి వాటికి అచ్చతెలుగుపేర్లు పెట్టారు. అందుకోసం ప్రభుత్వంలోని ఇంజనీర్లను, ఆర్కిటెక్చర్లను మాత్రమే వాడుకున్నారు కాని విఠలాచార్య సెట్టింగులను మనసులో కూడా తలవలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్‌లో ఉండగా సినిమాఫోటోగ్రఫీ మంత్రి (అప్పుడే ఎన్టీఆర్ తన కుమార్తె భువనేశ్వరితో వివాహం జరిగింది)గాఉండటాన్ని మర్చిపోలేకపోతున్నారో లేక బాహుబలిసినిమా సెట్టింగులను మాత్రం మర్చిపోలేకపోతున్నారో కాని, సినిమాదర్శకులకు అధికప్రాధాన్యత ఇస్తున్నారు. గోదావరి పుష్కరాల సమయంలో బోయపాటి శ్రీను ఆధ్వర్యంలో షూటింగ్‌కోసం జనాలను కిక్కిరిసేలా చేసి భక్తుల మరణానికి కారణం అయ్యారు. ఇంత జరిగిన తర్వాత కూడా ఆయనకు సినిమా సెట్టింగులపై మోజు చావకపోవడం విచారకరం. అయినా నిద్రపోయే సమయం తప్ప మిగతాసమయమంతా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగించే చంద్రబాబు 'బాహుబలి' సినిమా ఎప్పుడు చూశారు. అంతగా మనస్సు పారేసుకోవడానికి ?

రాజధాని డిజైన్లకోసం 2015 నుంచి కసరత్తు ప్రారంభించారు. సీఆర్‌డీఏ దేశంలోని ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో ప్యానెల్ ప్రారంభించింది. ఇది ముఖ్యమంత్రికి నచ్చకపోవడంతో అంతర్జాతీయ ఇంజనీర్ల కంపెనీలకు వెళ్లారు. 2016లో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ క్రిస్టోఫర్ బెనింగర్ ఆధ్వర్యంలో ఆర్కిటిక్ జ్యూరీను ఏర్పాటు చేశారు. ఆ ఏడాది జ్యూరీలో జపాన్‌కు చెందిన మకి అసోసియేట్స్‌కు రాజధాని నిర్మాణం అప్పగించారు. చంద్రబాబుకూడా డిజైన్లు అద్భుతమనే అన్నారు. కాని నెటిజన్లు వాటిపై సెటైర్లు వేయడంతో మళ్లీ కొత్త డిజైన్లను రూపొందించేందకు నిర్ణయం తీసుకున్నారు. మకి సంస్థ ఆ పనిలో ఉండగానే లండన్‌కు చెందిన నార్మన్‌పోస్టర్‌ను నియమించారు. అర్థాంతరంగా మకిని తొలగించడం తో ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ట్‌లో ఫిర్యాదు చేయడమే కాకుండా ఏపీ సర్కారు తీరును అభిశంసిస్తూ మకి ఆర్కిటెక్చర్ జర్నల్‌లో ఆర్టికల్ ప్రచురించింది. నార్మన్ పోస్టర్‌కు ఇచ్చిన డిజైన్లకు ఏడాదికాలంగా చంద్రబాబు లెక్కలేనన్ని మార్పులు చేర్పులు చేస్తూ వచ్చారు. ఏమయితే ఏం రాజమౌళి సినిమాలో మాహిష్మతీ సామ్రాజ్య రాజధానిపైనే చంద్రబాబు మనస్సు పారేసుకున్నారు. దీంతో రాజధాని నిర్మాణానికి రాజమౌళి సలహాలు తీసుకునేందుకు ఒప్పించాలని మంత్రులను పురమాయించారు. అంతే కాదు ఈనెల 25న ఆయన్ను లండన్‌లోని నార్మన్ పోస్టర్‌కు తీసుకువెళ్లి డిజైన్లలో సహకారమందించాలని తారీఖుకు కూడా నిర్ణయించడంతో మంత్రులు, అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా, అంతకు ముందు ఇదే విషయంపై దర్శకుడిని కలిసిన మంత్రినారాయణతో రాజధాని నిర్మాణంలో తన జ్ఞానం సరిపోదని, వందలాది ఏళ్లపాటు ఉండాల్సిన నిర్మాణాలను అట్టసెట్టింగుల మాదిరి నిర్మించడం సరికాదని రాజమౌళి స్పష్టం చేశారు. అయినా ఇంకా ఆయన వెనుకే పరుగెత్తడం హాస్యాస్పదం.

నిజానికి రాజధాని నిర్మాణాన్ని దసరాకు ప్రారంభిస్తామని ప్రకటించారు. రెండేళ్ల క్రితం దసరాకు అమరాతి శంకుస్థాపనకోసం అతిరథమహా రథులను పిలిచారు. ప్రధానిమోడీ పార్లమెంటు మట్టి, చెంబుడు గంగా నది నీళ్లుకూడా తెచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వివిధ దేశాల అధికారులతోపాటు ఎంతో ఆర్భాటంగా ఆ కార్యక్రమం జరిగింది. జీఎస్టీ తీర్పు వెలువడనున్న నేపథ్యంలో ఈ ఏడాది విజయదశమికి రాజధాని నిర్మాణ ప్రారంభాన్ని వాయిదా వేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. మూడున్నర ఏళ్లపాలనలో డిజైన్లకే సమయం గడిచిపోతే పాలనా భవనాలు ఎప్పటికి ప్రారంభమవుతాయని ప్రజలు వాపోతున్నారు.

## ఆర్టీసీ దసరా బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

మచిలీపట్నం మధ్య కూడా ప్రత్యేక పేరు చెప్పి ముక్కుపిండి మరీ చార్జీలు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. సాధారణంగా ఎక్స్‌ప్రెస్ చార్జీ రూ.68లు ఉంటే 50 శాతం అదనంగా చేర్చి రూ.102లు చార్జీ వసూలు చేస్తున్నారంటున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ' పండుగ స్పెషల్' అంటూ కండక్టర్లు బుకాయిస్తున్నారని వాపోతున్నారు. తాము ఎక్స్‌ప్రెస్ అనుకొని ఎక్కామని, తీరా బస్సు బయలుదేరి తర్వాత ప్రత్యేక బస్సు అంటూ అదనంగా 50 శాతం చెల్లించాలని డిమాండ్ చేయడం దారుణమని ఓ ప్రయాణికుడు తెలిపాడు.నలుగురితో బయలుదేరి తనపై అదనంగా రూ. 136 భారం పడిందని వాపోయాడు కాగా విజయవాడలో సిటీ సర్వీసులుగా వినియోగించే మెట్రో బస్సులను వివిధ మార్గాల్లో ఏర్పాటు చేసి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అదీ కాక ప్రత్యేక బస్సుల్లో వృద్ధులు, వికలాంగుల పరంగా రాయితీలు వర్తించవని, మొత్తం టికెట్ ధర చెల్లించాల్సిందేనని సిబ్బంది తెగేసి చెప్పడం అన్యాయమని నిరసిస్తున్నారు. హైదరాబాద్ వంటి దూర ప్రాతాలకు కూడా మెట్రో బస్సులను నడుపుతున్నారని చెబుతున్నారు. టికెట్ చార్జీపై 50 శాతం అదనంగా చెల్లించి అన్ని గంటలపాటు ఆ సీట్లలో కూర్చోవడం కష్టంగానే ఉంటోందని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వ దుందుడుకు నిర్ణయాలతో సంభవించిన నష్టాలను పండుగ సెలవులకు వెళ్లేవారిపై భారాన్ని మోపుతున్నారని ప్రయాణికులు విమర్శలు గుప్పిస్తున్నారు. దసరాసందర్భంగా దక్షిణ మధ్యరైల్వే అదనపు రైళ్లను ప్రవేశపెట్టింది. దాదాపుగా ఇవన్నీ భర్తీ అయ్యాయని తెలుస్తోంది. పలు రైళ్లలోని జనరల్ బోగీలలో ఇసుకేస్తేరాలనంత రద్దీ నెలకొని ఉంది. చివరకు టాయిలెట్లలో సైతం లగేజీలను పెట్టుకొని ప్రయాణిస్తున్నారంటే రద్దీ ఏమేరకు ఉందో అర్థమవుతోంది.

## ఉల్లి రైతుల కన్నీరు

(మొదటిపేజీ తరువాయి)

ధర పడిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. క్వింటా ఉల్లి ధర మార్కెట్‌లో రూ.400కు కొనుగోలు చేయడంతో తీవ్రంగా నష్టపోయారు. చేలో ఉన్న పంట మార్కెట్‌కు తీసుకెళితే ఖర్చులు కూడా రావని రైతులు పంటను పశువులకు వదిలేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఆగస్టు క్వింటా రూ.3,250 కొనుగోలు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం ముందు చూపులేకుండా ఈజిప్టునుంచి ఉల్లిదిగుమతి చేసుకోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉల్లి గరిష్టంగా క్వింటా రూ.750 నుంచి 850కు అమ్ముడవుతోంది. ఎకరా పంట సాగుకు విత్తనం వేయడం, కలుపు తీయడం, మందులు, ఎరువులు కొట్టడం కలిపి సుమారు రూ.50 వేల నుంచి 60వేల వరకూ ఖర్చవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత మద్దతు ధర చూస్తే కనీసం పెట్టుబడులు కూడా వచ్చేలా లేవని వాపోతున్నారు. ఈ ఏడాది వర్షాలు కూడా ఆలస్యంగా రావడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంట సాగు ఆలస్యమైంది. ప్రస్తుతం మార్కెట్ ఉల్లి రైతులతో కిటకిటలాడుతోంది. జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఉల్లి రైతులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వమే ఆదుకోవాలి**

ఏడెకరాల్లో ఉల్లి పంట వేశాను. గతేడాది నాలుగు ఎకరాల్లో ఉల్లి పంట వేస్తే క్వింటా రూ.450లకు విక్రయించా. కనీసం పెట్టుబడి కూడా రాలేదు. ఈ ఏడాదైనా ధర వస్తుందేమోనని ఆశతో సాగు చేశాను. కేవలం రూ.750 మాత్రం వచ్చింది. ఈ ఏడాది కూడా పెట్టుబడి కోల్పోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రభుత్వం ఆదుకోవాలి.

### విశాఖలో ప్రాంతీయ పర్యావరణ సదస్సు

**విశాఖపట్నం:** పర్యావరణంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా విశాఖలో ప్రాంతీయ పర్యావరణ సదస్సు ప్రారంభమైంది. జాతీయ హైటెక్ ట్రైబునల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండల సమిత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగనుంది. కేంద్ర పర్యావరణశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్, పలువురు న్యాయమూర్తులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆక్రందనలు



తల్లిదండ్రులు తమ సర్వస్యం పిల్లలేనని పెంచుతారు. ఇదివరకటిలా ఇప్పుడు ఎక్కువమంది పిల్లలు ఉండకపోవడంతో ఉన్న ఒక్కరిద్దరు మీదే కోటి ఆశలు ,ఆకాంక్షలతో సాగిపోతున్నారు. వారిని మంచి స్కూళ్లల్లో చేర్చి, అత్యున్నత శిఖరాలకు చేర్చాలని ఎంత ఖర్చుకైనా వెనుకాడటంలేదు. అయితే తల్లిదండ్రుల ఆకాంక్షలను ఆదిలోనే తుంచివేసే పాఠశాలలు దేశవ్యాప్తంగా నెలకొన్నాయి. దీంతో పిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే తల్లిదండ్రులు హడలెత్తుతున్నారు. అందుకు ఉదాహరణే హర్యానాలోని గురుగావ్‌లో ర్యాన్ అంతర్జాతీయ స్కూలు. రెండో తరగతి చదువుతున్న ప్రధ్యుమ్న ఠాగూర్ (7) టాయిలెట్‌లో గొంతుకోసి హత్యచేయడం పాఠశాలల నిర్లక్ష్య నిర్వహణకు అద్దం పడుతోంది. పాఠశాలకు ఒకసారి స్కూలు బస్సు వచ్చిన తర్వాత తల్లిదండ్రుల బాధ్యత ఉండదు. అక్కడి నుంచి స్కూలు యాజమాన్యమే చూసుకుంటుంది.అయితే గొంతుచీరినప్పుడు బాలుడు కేకలు వేయలేదా... అయినా ఎవరూ వినిపించుకోలేదా ? ఈ కేసులో స్కూలు బస్సు కండక్టర్ బాలుడిపై అత్యాచారయత్నం చేశాడని స్కూలు బస్సు కండక్టర్‌ను అరెస్టు చేశారు. ఎందుకు ఇలా జరిగిందన్నది ఇప్పటివరకు తెలియడం లేదు. పాఠశాలలోని సీసీ కెమేరాలు కూడా పనిచేయడంలేదు. నిందితుల నుంచి పోలీసులు నిజాలు రాబట్టేవరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఈ ఘటనతో టీచర్లు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అగత్యం ఏర్పడిందని కేంద్ర మానవవనరులు శాఖమంత్రి ప్రకాష్ జవదేకర్ వెల్లడించారు.

ఈ ఘటన మరవక ముందే ఢిల్లీలోని ఠాగూర్ పాఠశాల్లో మరో అమానుషం చోటు చేసుకుంది. ఐదేళ్ల బాలికపై ప్యూన్ అత్యాచారం జరిపాడని కేసు నమోదైంది. బాలిక మధ్యాహ్న భోజనం ముగించుకొని లంచ్‌బాక్సును టీచరుకు ఇవ్వడానికి కారిడార్‌లో

**పైశాచికంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయులు,సిబ్బంది**

నడుచుకుంటూ వెళుతుంటే ప్యూన్ రూపంలోని కీచకుడు ఖాళీగా ఉన్న తరగతి గదిలోకి తీసుకెళ్లి అఘాయత్యం జరిపాడని బాధితురాలి తల్లి చెబుతోంది. సాయంత్రం ఇంటికి చేరుకున్న బాధితురాలు పొట్టతదితర ప్రాంతాల్లో నొప్పిగా ఉండటంతో తల్లికి చెప్పిందని, దీంతో ఆసుపత్రికి తీసుకు వెళ్లగా డాక్టర్లు ఆమెపై అఘాయత్యం జరిగిందని తెలిపారన్నారు.

మరో తెలుగురాష్ట్రం తెలంగాణాలోని సంగారెడ్డిజిల్లా రామచంద్రపురంలో స్కూలు డ్రస్ వేసుకురాలేదని 11 ఏళ్ల బాలికను బాలుర వాష్‌రూము వద్ద బలవంతంగా నిలబెట్టిన ఒక టీచర్ తనలోని మరో రాక్షసకోణాన్ని బయటపెట్టుకుంది. సాయంత్రం ఇంటికి వచ్చిన బాలిక తన అవమానాన్ని గుర్తుచేసుకొని భోరున విలపించిందని, దీన్ని వీడియో తీసు అధికారులకు, మానవహక్కుల సంఘానికి పంపామని బాధితురాలి తండ్రి తెలిపారు. ఉతికిన స్కూలు యూనిఫారం వేసుకునేందుకు అనువుగా ఆరకపోవడంతో ఆ విషయాన్ని విద్యార్థి డైరీలో రాసిపంపానని తండ్రి చెబుతున్నారు. అయితే ఆమె డైరీ చూపలేదని, క్లాసు పక్కనే బాలుర వాష్‌రూమ్ ఉంటుందని, ప్రత్యేకించి దూరంలో నిలబెట్టలేదని, కేవలం 5 నిమిషాల తర్వాత క్లాసుకు పంపామని స్కూలు యాజమాన్యం తెలిపింది. ఇంతకు ముందుకూడా ఈ పాఠశాలపై అనేక ఆరోపణలు వచ్చాయని డీఈఓ చెబుతున్నారు.

**మరో ఉపాధ్యాయుడి నిర్వాకం**

రెండురోజులు తరగతికి హాజరుకానందుకు ఐదుగురు విద్యార్థులకు మసిపూసి గ్రామంలో ఊరేగించిన ఘటన మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీ లో జరిగింది. ప్రజాపతి అనే ఉపాధ్యాయుడు ఈ ఘటనకు తెగించాడు. దీనిపై తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేసినా లాభం లేకపోవడంతో కలెక్టర్‌ను ఆశ్రయించాల్సి రావడంతో ఈ ఘటన వెలుగుచూసింది.

విజయవాడ ప్రసాదంపాడులోని వికాస్‌హోప్ ఫర్ హ్యూమనిటీ పాఠశాల్లో హోం వర్కుచేయలేదని మూడో తరగతి చదువుతున్న యశ్వంత్‌ను టీచర్ చితకబాదింది. దీనిపై స్కూలు యాజమాన్యానిక ఫిర్యాదు చేయగా వారిద్దరి పిల్లలను టీసీలు ఇచ్చి పంపుతామని బెదిరించడంతో వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులపై ఉపాధ్యాయుల జులుం, సిబ్బంది పైశాచికత్వం ఎక్కువవుతోందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. రాజస్తాన్‌లోని ప్రభుత్వపాఠశాలలో ఆరేళ్లబాలికను బెంచీకి కట్టేసి ఇద్దరు స్వీపర్లు లైంగికదాడిజరిపారు. కడుపునొప్పిగా ఉందనిచెప్పడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలికపై అత్యాచారం జరిగిందని డాక్టర్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

**బాలల లైంగిక వేధింపులపై సత్యార్థి యుద్ధం**

దేశవ్యాప్తంగా చిన్నారులపై లైంగికదాడులు, అత్యాచారాలు, బాలికల అక్రమ రవాణాపై నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి యుద్ధం ప్రకటించారు. కన్యాకుమారి నుంచి ఈనెల 11 న ప్రారంభమైన యాత్ర 22రాష్ట్రాలు, 11 వేల కిలోమీటర్ల మీదుగా సాగుతుంది. అక్టోబరు 6న ఢిల్లీలో సభ నిర్వహించడంతో ముగుస్తుంది. 35 రోజుల పాటు భారత్ యాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రలో లైంగికవేధింపుల బాధిత చిన్నారులు, వారి తల్లిదండ్రులు, కొంతమంది కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, విభిన్న మతాల అధిపతులు మొత్తం 10 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. చిన్నారుల లైంగికవేధింపులు, అక్రమ మానవ రవాణాకు వ్యతిరేకంగా కోటిమంది ప్రతిజ్ఞ చేస్తారన్నారు. అహ్మదాబాద్, భువేశ్వర్, చెన్నై, గువహతి,కోల్‌కతా, శ్రీనగర్ నుంచి మరో ఆరు భారత్‌యాత్రలు బయలుదేరతాయనీ, అవన్నీ ప్రధాన భారత్‌యాత్రలో కలుస్తాయని సత్యార్థి వెల్లడించారు. బాలలపై జరిగే నేరాలన్నీ చిన్నవి కావని, అంటువ్యాధిలా అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నాయన్నారు. మన పిల్లలకు , ఇంట్లో, బయట, బడిలో ఎక్కడా రక్షణలేకుండా పోయిందని,నిందితులు మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోబెల్ బహుమతి వచ్చింది కదా ఇంకా ఎందుకు ఈ కార్యక్రమాలంటూ చాలా మంది విమర్శించారని, అయితే బహుమతితో మరింత బాధ్యత పెరిగిందని ఆయన వెల్లడించారు.

– బోస్

## అసాంఘిక పనులకు పాల్పడితే రౌడీషీట్లు

**నూజివీడు :** నూజివీడు సబ్‌డివిజన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని నూజివీడు డీయస్‌పి వల్లూరి శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఎవ్వరికి జూదాలకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగులు, కోడిపందాలు. జూదం వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా ఎస్‌పి వాట్సప్ నెంబర్‌కు 9182990135కు ఫొటోలు గాని సమాచారం గాని పంపవచ్చునని అన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే. రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు.

## ఉద్యోగులకు 25న జీతాలు

**రాజధాని వార్తలు, ప్రతినిధి అమరావతి :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 25నే జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 26 నుండి అక్టోబర్ 2వ తేదీ వరుస సెలవుల కారణంగా 25నే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెలవుల విషయంపై ఉద్యోగ వర్గా నేతలు ప్రభుత్వ ప్రధాన కార్యదరిశని, ముఖ్య కార్యదర్శిని కలిసి వివరించడంతో వారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాఉడు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన సానుకూలంగా స్పందించటంతో ఉద్యోగులకు ముందుగానే జీతాలు అందనున్నాయి.

## ఈనెల 19 నుంచి 25 వరకు ఉచిత వైద్యసేవలు

**తుళ్లూరు:** తుళ్లూరు మేరీమాత డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఇటలీడాక్టర్లు పరిసర గ్రామాల్లో పర్యటించి రోగనిర్ధారణతోపాటు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని డాక్టర్. జైన్ తెలిపారు. ఈనెల 19 ఉదయం మేరీమాత ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, 20న వైకుంఠపురం, 21న మద్దూరు, 22న దొండపాడు, 23న నేలపాడు, రాయపూడి, 25న తుళ్లూరు మేరీమాత ఆసుపత్రి శిబిరంతో ఈ కార్యక్రమంతో ముగుస్తుందన్నారు. పరిసరప్రాంత గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

## మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**మ్యారేజీ లింగ్స్**

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9948450761 |

## జీఎస్టీతో ఆటో ఇండస్ట్రీ వర్గాల్లో ఆందోళన

**ముంబై :** జీఎస్టీ అమలు నేపథ్యంలో భారీగా తగ్గిన లగ్జరీ కార్లు స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్స్ (ఎస్‌యూవీ) ధరలు మళ్లీ గణనీయంగా పెరుగనున్నాయి. మధ్యస్థాయి బడా కార్లతోపాటు ఎస్‌యూవీలపై శిస్తును మరింత పెంచూతూ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని రకాల కార్లపై గరిష్ఠ శ్లాబు ( 28 శాతం) జీఎస్టీతోపాటు 15 శాతం సెస్సు చెల్లించాల్సి ఉంటుంది. పెట్రోల్, డీజిల్ రకంతో సంబంధం లేకుండా చిన్నాకార్లుతోపాటు హైబ్రిడ్ కార్లు 13 సీట్ల సామర్థ్యం కలిగిన వాహనాలపైన సెస్సును మాత్రం యథాతథంగా కొనసాగించాలని జీఎస్టీ మండలి నిర్ణయించింది. మిడ్ సెగ్మెంట్ కార్లపై శిస్తును 2 శాతం పెంచగా.. బడా కార్లపై 5 శాతం ఎస్‌యూవీలపై 7 శాతం పెరిగింది. దాంతో మిడ్ సైజు కార్లపై సెస్సు ఇప్పటివరకున్న 15 శాతం నుంచి 17 శాతానికి పెరుగనుండగా లగ్జరీ కార్లపై సెస్సు 20 శాతానికి, ఎస్‌యూవీలపై 22 శాతానికి ఎగబాకనుంది. మిడ్ లార్జ్ కార్లతోపాటు ఎస్‌యూవీలపై శిస్తును 15 శాతం నుంచి గరిష్ఠంగా 25 శాతం వరకు పెంచేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. తాజాగా జీఎస్టీ మండలి పెంచిన సెస్సు ఎప్పటి నుంచి అమలులోకి రానుందన్న విషయాన్ని త్వరలో అధికారిక నోటిఫికేషన్ ద్వారా తెలియజేయనున్నారు.

**ఆటో ఇండస్ట్రీ వర్గాల్లో అసంతృప్తి**

లగ్జరీ కార్లపై లైసెస్సు 25 శాతానికి పెరుగనుందని భావించిన ఆటో సంస్థలకు జీఎస్టీ మండలి తాజా నిర్ణయం కొంత ఉపశమనం కలిగించింది. ఇండస్ట్రీ భయపడినంత స్థాయిలో పెరుగకపోవడం కొంత ఊరట కలిగించే విషయమేనని సియామ్ ప్రెసిడెంట్ అభయ్ ఫిరోదియా అన్నారు. ఆడీ, మెర్సిడెజ్ బెంజ్ జాగ్వార్ ల్యాండ్‌రోవర్ ( జేఎల్‌ఆర్) సంస్థల ప్రతినిధులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండస్ట్రీ ఆందోళనలను పరిగణనలోకి తీసుకొన్న కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ మండలి లగ్జరీ కార్లపై సెస్సును తక్కువ పెంపుతో సరిపెట్టడం కొంత సంతోషకరమే అయినప్పటికీ ఈ విభాగ కార్ల డిమాండ్, ఇండస్ట్రీ పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన ప్రభావం చూపనుందని జేఎల్‌ఆర్ ఇండియా ప్రెసిడెంట్, ఎండీ రోహిత్ సూరి అన్నారు. సెస్సు పెంపుతో పెద్ద కార్ల రేట్లు మళ్లీ పెరుగుతాయని ఇది నిరాశాజనక పరిణామమని ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ అన్నారు. సెస్సు పెంపు దురదృష్టకరమని, భారత ఆటో ఇంద్రస్ట్రీకి ఆర్థిక వ్యవస్థ పురోగతిలో మావంతు కృషిని ప్రభుత్వం విస్మరించిందంటూ మెర్సిడెజ్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో రోలాండ్ ఫోల్గర్ అసంతృప్తి వ్యక్తం చేశారు సెస్సు పెంపు విషయంలో జీఎస్టీ కౌన్సిల్ మధ్యే మార్గాన్ని ఎంచుకుందని పండుగ సీజన్ డిమాండ్‌పై శిస్తు పెంపు ప్రభావం పడకపోవచ్చని పీడబ్ల్యూసీ భాగస్వామి అబ్దుల్ మజీద్ అభిప్రాయనడ్డారు.

**కార్లరేటు పెంపుదల శాతం**

2% హోండా సిటీ, మారుతి సియాజ్. హుందాయ్ వెర్నా5% బీఎండబ్ల్యు 3,5,7 సిరీస్ కార్లు ఆడీ ఏ 3,ఏ4, ఏ6, ఏ8 మోడళ్లు మెర్సిడెజ్ బెంజ్ సీ, ఈ ఎస్ క్లాస్. 7% మహీంద్రా స్కార్పియో, ఎక్స్‌యూవీ 500,రెనో డస్టర్, టమోటా ఫార్చూనర్, ల్యాండ్‌రోవర్ డిస్కవరీ, ఆడీ క్యూ3, క్యూ5, క్యూ7, బీఎండబ్ల్యూ ఎక్స్ 3, ఎక్స్,5 బెంజ్ జీఎల్‌సీ, జీఎల్‌ఎస్.

**చిన్నా కార్లు**

జీఎస్టీ అమలుతో చిన్నా కార్లపై ( పెట్రోల్, డీజిల్‌రకాలు) పన్ను భారం అంతక్రితం స్థాయితో పోలిస్తే 3 శాతం తగ్గింది. తాజా సమావేశంలో ఈ విభాగ వాహనాలపై పన్ను శిస్తును యథాతథంగా కొనసాగిస్తూ జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది.

**మధ్యస్థాయి కార్లు**

జీఎస్టీ అమలులోకి వచ్చాక మిడ్‌సైజ్ కార్లపై మొత్తం పన్ను భారం 48 శాతం నుంచి 43 శాతానికి (28 శాతం జీఎస్టీ+15 శాతం సెస్సు తగ్గింది. ఈ విభాగ కార్లపై శిస్తును 2 శాతం పెంచడంతో పన్ను భారం 45 శాతానికి పెరుగనుంది పెద్ద కార్లు జీఎస్టీ హయాంలో బడా కార్లపై మొత్తం పన్ను భారం 8 శాతం మేర తగ్గింది. తాజా జీఎస్టీ మండలి సమావేశంలో సెస్సును 5 శాతం పెంచారు. ఎస్‌యూవీల కొత్త పరోక్ష పన్నుల చట్టం అమలుతో ఎస్‌యూవీలపై పన్ను భారం 11 శాతం తగ్గింది. కానీ తాజా జీఎస్టీ మండలి సమావేశంలో సెస్సును 7 శాతం పెంచాలని నిర్ణయించారు.

# వరుస హరికేన్లతో అమెరికా అతలాకుతలం

ఫ్లోరిడా, అలబామా, జార్జియాలో తీరాల్లో పెనుగాలులు, భారీవర్షాలతో హరికేన్ తన ప్రతాపం చూపింది. గంటకు 150 కిమీ వేగంతో ప్రచండ గాలులు వీచాయి , వరదబీభత్సానికి భారీ ఆస్తినష్టం జరిగింది. అమెరికా ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టి సుమారు65 లక్షలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సముద్రంలో 15 అడుగుల ఎత్తుకు ఎగసిన రాకాసి అలలతో తీర ప్రాంతాన్ని అతలాకుతలం అయ్యింది. ఫ్లోరిడాలోని భారీ చెట్లన్నీ నేలకొరిగాయి.

2010 గణాంకాల ప్రకారం 40 వేలమందికి పైగా భారత- అమెరికన్లు అక్కడున్నారు. ఫ్లోరిడాలోని మియామీఫోర్ట్, లాడర్డేల్-వెస్ట్,పామ్‌బీచ్‌ల్లో బీచ్ ప్రాంతాన్ని ఇర్మా తాకినప్పటికీ భారత అమెరికన్లు గుండె నిబ్బరంతో వ్యవహరించి తమ హోటళ్లను తెరిచే ఉంచారు. వరదల్లో నష్టపోయిన వారికి ఉచితంగా ఆహారం అందించారు. ఆలయాలు, కమ్యూనిటీ ప్రాంతాల్లో తమ సేవలను విస్తృత పరిచారు. భారతీయుల్లో ఎక్కువమంది 120 కిమీ వేగంతో వీచే గాలలను తట్టుకునే ఇళ్లను నిర్మించుకున్నారన్నారు. 200 మందిని తమ హెూటళ్లలో ఉంచామని ఫోరిడాలోని డాని గైక్వాడ్ తెలిపారు. ఫోరిడాకు వందలాదిమైళ్లదూరంలోని ప్రతి హోటల్ పూర్తిగా నిండిపోయాయన్నారు. హోటళ్లలోని విందుశాలలను సైతం బాధితుల నివాసాలకు ఇచ్చామన్నారు.దీనికి ముందు అమెరికా అధ్యక్షుడు, సెనెట్ సభ్యులు అనేక ప్రార్థనలు జరిపారు. సామాన్యులు కూడా ప్రతిచోటా ప్రార్థనలు జరిపారు.

ఇర్మాకు రెండువారాల ముందు సంభవించిన హార్వీ, ఇర్మాన్



నష్టం మొత్తం 150-200 బిలియన్ డాలర్లు (రూ. 9.6-12.8 లక్షల కోట్లు ఉంటుందని మూడీస్ సంస్థ ఆర్థిక విశ్లేషకుడు మార్క్ జందీ ప్రాథమిక అంచనా వేశారు. రెండు వరుస హరికేన్లతో అమెరికా ఉత్పత్తి రంగానికి 20-30 బిలియన్ డాలర్లు ( రూ.1.28-1.98లక్షల కోట్లు) నష్టం వాటిల్లిందన్నారు. రెండు హరికేన్లతో కలిపితే కత్రినాతో సమానమని నిర్ధారించారు. ఫ్లోరిడాలో మృతుల సంఖ్య నాలుగుకు చేరగా, 62 లక్షల మంది దాదాపు నాలుగురోజులపాటు అంధకారంలో ఉన్నారు. విద్యుత్ పునరుద్దరణ అమెరికా ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఇర్మా ఫ్లోరిడాను తాకకముందే కరేబియన్ దీవులు, క్యూబా క్యూరేసా, అరుబాలు తీవ్రంగా నష్టపోయాయి. మరో రెండుఉప్పెనల నుంచి అమెరికాకు పొంచియున్నాయని, అవి న్యూజెర్సీ, న్యూయార్క్‌లను తాకబోతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. హార్వే స్థాయి ఉప్పెన ఫ్లోరిడాలో 12 ఏళ్లక్రితం, టెక్సాస్‌లో 13ఏళ్ల క్రితం వచ్చాయని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

దీనంతటికీ కారణం వాతావరణకాలుష్యమేనని, కర్బన ఉద్గారాలు వాతావరణంలో ప్రవేశించడంతో వందేళ్లపాటు ఈ నష్టాల్ని చవిచూడాల్సి ఉంటుందన్నారు. ఉష్ణోగ్రత రెండు డిగ్రీలు పెరిగితే పెను ఉప్పెనలు 10 రెట్లు పెరుగుతాయని నీల్స్‌బోర్ ఇన్‌స్టిట్యూట్ నాలుగేళ్ల క్రితమే హెచ్చరించింది.వాతావరణ మార్పులవల్ల సంభవించగల తుఫానులన్నీ ఉత్తర అమెరికా, తూర్పు ఆసియా, కరేబియన్ దీవులు,దక్షిణాసియా దేశాల చుట్టూ కేంద్రీకృత మవుతాయని యేల్‌స్కూల్, మసాచూట్స్ వర్సిటీలు తెలిపాయి.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శాస్త్రీయ పరిశోధనలను కొట్టిపారేస్తున్నారు. పారీస్ ఒప్పందాన్ని రద్దుచేసుకున్నారు. పర్యావరణ ముప్పును భూతద్దంలో చూపుతూ, కోట్లాది డాలర్లు దిగమింగుతున్నారంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. జాతీయ వాతావరణ శాఖ సముద్రవాతావరణ శాఖలకు బడ్జెట్‌లను 15 శాతానికి కుదించారు. వాతావరణ మార్పులకు వైపరీత్యాలకు మధ్యగల సంబంధంపై అధ్యయనం, రసాయన పరిశ్రమల వల్ల కలిగే ఉత్పాతాల గురించి తెలిపే పరిశోధనల నిధుల్లో మూడో వంతు కోత విధిస్తూ ఇటీవల ప్రకటించడం దురదృష్టకరం. అమెరికా తీరప్రాంతాల్లో 90 నగరాలు తరచు వరదబీభత్సానికి గురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అమెరికా స్థావరాలకు కూడా ఇదే ప్రమాదం పొంచి ఉంది. అమెరికా లేదా భారత్ ఏ దేశాలైన సరైన శాస్త్రసాంకేతికతకు సరైన వనరులు సమకూర్చాల్సిన అవసరాన్ని ఈ హరికేన్లు గుర్తు చేస్తున్నాయి.

# దుర్గా నమోస్తుతే..

## 21 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### శ్రీదుర్గాదేవి అశ్వయుజ శుద్ధ పాడ్యమి, గురువారం




**మాతర్మే మదుకైటభఘ్ని మహిష ప్రాణాపహారోద్యమే**
**హేలానిర్మిత ధూమ్రలోచన వథే, హేచండ ముండార్దిని।**
**నిశ్శేషీకృత రక్తబీజ దనుజే। నిత్యే। నిశుంభావహే**
**శుంభధ్వంసిని సంహరాశు దురితం దుర్గే- నమస్తేంబికే॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గాదేవిగా అలంకరిస్తారు. పూర్వం మాధవవర్మ మహారాజు విజయవాటికాపురిని ధర్మం నాలుగుపాదాల ఉండేట్లు అత్యంత జనప్రియంగా పరిపాలన సాగిస్తుండేవాడు. అతను గొప్ప దేవీ భక్తుడు. ఒకరోజు రాజకుమారుడు నగర సందర్శనం సమయంలో అతని రథచక్రాల కింద ఒక బాలుడు ప్రమాదవశాత్తు పడి మరణించాడు. ఆ బాలుడి తల్లిదండ్రులు దు:ఖించి రాజును న్యాయం చేయమని కోరగా, అంత రాజు విచారించి తన కుమారుడే ఈ దుర్గతికి కారణమని తెలుసుకొని మరణ శిక్ష విధించెను. రాజు ధర్మనిరతికి మెచ్చి అమ్మవారు (దుర్గాదేవి) మృతి చెందిన బాలునికి ప్రాణబిక్ష పెట్టి విజయవాటికాపురి నందు కొన్ని ఘడియలుపాటు కనకవర్షము కురిపించింది. అప్పటి నుండి శ్రీ అమ్మవారు కనకదుర్గగా కొలవబడుతుంది.

### శ్రీ బాలత్రిపురసుందరీదేవి, ఆశ్వయుజ శుద్ధ విదియ, శుక్రవారం




**అరుణ కిరణ జాలై రంజితా సావకాశా**
**విధృత జపతటీకాపుస్తకాభీతిహాసా**
**ఇతర వరకారాధ్యా పుల్లకల్హాలసంస్థా**
**నివసతు హృదిబాలా నిత్యకళ్యాణశీలా.**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారికి శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. శ్రీ బాలామంత్రం సమస్త దేవీమంత్రాల్లోకి గొప్పది,ముఖ్యమైనది.

అందుకే శ్రీవిద్యోపాసకులకి మొట్టమొదటి బాలామంత్రాన్ని ఉపదేశిస్తారు. మహాత్రిపురసుందరీదేవి నిత్యం కొలువుండే పవిత్రమైన శ్రీ చక్రంలోమొదటి ఆమ్నాయంలో ఉండే మొదటి దేవత ఈ బాలాదేవి. అందుకే ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే మహాత్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలం.

### శ్రీ గాయత్రీ దేవి , ఆశ్వయుజ శుద్ధ విదియ ( వృద్ధి ) శనివారం




**ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణై :**
**యుక్తా మిందునిబద్ధరత్నమకుటాం తత్వార్థవర్ణాత్మికామ్,**
**గాయత్రీం వరదా (భయం కుశకశా) శ్శుభ్రం కపాలం గదాం**
**శంఖం చక్ర మదారవింద యుగళం హస్తై ర్వహంతీ భజే**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీఅమ్మవారిని శ్రీ గాయత్రీదేవి అలంకరిస్తారు. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధిపొందిన ఈ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠానదేవత. ఈ తల్లి శిరస్సుయందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు, శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా ఈమే త్రిమూర్త్యాంగా వెలుగొందుచున్నది. సమస్త దేవతా మంత్రాలకీ ఈ గాయత్రీమంత్రంతో అనుబంధంవుంది. అందుకే ఆయా దేవతల ములమంత్రాలతో గాయత్రిని చేర్చి ఉపాసన చేయుటం జరుగుతుంది. సమస్తమైన దేవతలందరికీ నివేదన చేయబోయే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవుళ్ళకి నివేదన చేయబడతాయి. వరదాభయహస్తాలు ధరించి గాయత్రిగా దర్శనమిస్తుంది.

### శ్రీ అన్నపూర్ణదేవి, ఆశ్వయుజ శుద్ధ తదియ, ఆదివారం




**నిత్యానందకరీ వరా భయకరీ సౌందర్య రత్నాకరీ।**
**నిర్ధూతాఖిల లోకపావనకరీ ప్రత్యక్ష మాహేశ్వరీ।**
**ప్రాలేయాచల వంశపావనకరీ కాశీపురాధీశ్వరీ।**
**భిక్షాం దేమి! కృపావలంబనకరీ! మాతా న్నపూర్ణేశ్వరీ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. అన్నపూర్ణా దేవి సకలజీవరాశులకు ఆహారాన్ని అందించే దేవత. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వజీవనాధారం. అలాంటి అన్నాన్ని ప్రసాదించేది అన్నపూర్ణాదేవి. ఈ తల్లి ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నమును, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికే భిక్షం వేసిన మహాతల్లి-అన్నపూర్ణేశ్వరి! సకల చరాచర జీవరాశులకీ ఆహారాన్నందించే తల్లి. లోకంలో ఆకలిని తీర్చటంకన్నా మిన్న ఏదీ లేదు. అందుకే అన్నిదానాలకన్నా అన్నదానం గొప్పదంటారు. ఒక్కసారి ఆ నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో వున్న దుర్గమ్మను దర్శించి తరించవలసిందే.

### శ్రీ కాత్యాయనిదేవి ఆశ్వయుజ శుద్ధ చవితి, సోమవారం




**చంద్రహాసోజ్జ్వలకరా శార్దూలవరవాహనా**
**కాత్యాయనీ శుభం దద్యాద్దేవీ దానవఘాతినీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో తిథుల హెచ్చుతగ్గుల వలన ఒక్కొక్కసారి పదకొండు రోజులు అలంకారము చేయవలసి వస్తుంది. ఈ హేవళంబి నామసంవత్సరం శ్రీ అమ్మవారిని శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకరిస్తారు. పూర్వం 'కత' అనే మహర్షి దేవి ఉపాసనవల్ల ఒక కుమారుడు కలిగాడు 'కాత్య' అనే పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. చిన్నతనం నుండే తండ్రి నుంచి భక్తిని అలవరచుకున్న ఆయనకే 'కాత్యాయునుడు' అని పేరు. ఇతను గొప్ప తపశ్శక్తి సంపన్నుడు. ఇతను దేవి భక్తుడు అవ్వడంతో దేవినే పుత్రికగా పొందదలచి గొప్ప తపస్సు చేశాడు. దేవి ప్రసన్నురాలైంది. మహర్షికి పుత్రికగా జన్మించింది. కాత్యాయునుడి పుత్రిక కనుక ఆ తల్లీ కాత్యాయనీదువి అని పేరు. మహిషాసురుడిని అంతమొందించుటకు ముక్కోటి దేవతలు, త్రిమూర్తుల తేజస్సుల అంశతో కాత్యాయనీ దేవికి శక్తిని ప్రసాదించి లోక కళ్యాణం కావించారు. అనేకమంది రాక్షసులను అంతమొందించిన కాత్యాయనీదువి భక్తులపాలిట కల్పవల్లి. ఆ తల్లిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయి. రోగములు, శోకములు, భయాలు నశిస్తాయి. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వర్ధిల్లుతాయి.

### శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవి ఆశ్వయుజ శుద్ధ పంచమి, మంగళవారం




**ప్రాతస్స్మరామి లలితా వదనారవిందం**
**బింబాధనం పృథుల మౌక్తిక శోభినాసమ్**
**ఆకర్ణ దీర్ఘనయనం మణికుండలాఢ్యం**
**మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేమ్ ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిమూర్తులకన్నా పూర్వం నుంచే ఉన్నది కాబట్టి త్రిపురసుందరి అని పిలువబడుతోంది. ఈదేవియే శ్రీచక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాధిదేవతగా తనని కొలిచే భక్తుల్ని, ఉపాసకుల్ని అను గ్రహిస్తోంది. లక్ష్మీదేవి, సరస్వతీదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తూవుండగా చిరుమందహాసంతో, భక్తిపావనాన్ని చిందే చెరకుగడను చేతపట్టుకొని శివుని వక్షస్థలంపై కూర్చొని దేవి దర్శమిస్తుంది.

### శ్రీ మహాలక్ష్మీ దేవి ఆశ్వయుజ శుద్ధ షష్ఠి, బుధవారం




**నమస్తే -స్తు మహామయే**
**శ్రీపీతే సురపూజితే।**
**శంఖ చక్ర గదా హస్తే**
**మహాలక్ష్మీ నమో-స్తుతే ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీమహాలక్ష్మీగా అలంకరిస్తారు. మంగళప్రదమైన దేవత ఈ మహాలక్ష్మీదేవి. దుర్గా సప్తశతి అంతర్గతమైన దేవి ఆదిపరాశక్తి మహాకాళి. మహాలక్ష్మీ, మహాసరస్వతీ అనే రూపాల్ని ధరించి దుష్టరాక్షస సంహారాన్ని చేశారు. మూడు శక్తుల్లో ఒక శక్తైన మహాలక్ష్మీ అమితమైన పరాక్రమాన్ని చూపించి హాలుడు అనే రాక్షసుడిని సంహరించింది. లోక స్థితికారణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మీ సమిష్టి రూపమైన అమృతస్వరూపిణిగా దుర్గమ్మ మహాలక్ష్మీదేవిగా దర్శనమిస్తారు.

### శ్రీ సరస్వతీ దేవి ఆశ్వయుజ శుద్ధ సప్తమి, గురువారం




**సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ**
**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా**
**పద్మపత్ర విశాలాక్షీ పద్మకేసరవర్ణినీ**
**నిత్యం పద్మాలయాందేవీ సామాంపాతు సరస్వతీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరిస్తారు. మూలా నక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తన అంశలోని నిజస్వరూపాన్ని సాక్షాత్కరింపచేయడమే మూలా నక్షత్రంనాడు చేసే అలంకార ప్రత్యేకత. చింతామణి, జ్ఞాన,నీల,ఘట, కిణి, అంతరిక్ష మహా సరస్వతులుగా సప్త నామాలతో కొలువులందుకొనే వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని. మూలా నక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్యదినాలుగా ఆరాధిస్తారు.

### శ్రీ దుర్గాదేవి ఆశ్వయుజ శుద్ధ అష్టమి, శుక్రవారం





**సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే**
**భయేభ్యస్త్రాహినోదేవి దుర్గేదేవి నమోస్తుతే**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో దుర్గముడు అనే రాక్షసుణ్ణి సంహరించింది అష్టమితిథి రోజునే. అందుకే ఆ తల్లి దుర్గ అని కీర్తించబడింది.

ఆ అష్టమిని దుర్గాష్టమి అని అంటారు.

దేవి దర్శనంతో దుర్గతుల నుంచి తప్పించుకోవచ్చు అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవి త్రిశూలం ధరించి సింహవాహనంపై అధిష్ఠించి వుంటుంది. బంగారు కిరీటాన్ని ధరించి ఆమె తన కాలికింద మహిషుణ్ణి తొక్కిపట్టి ఉంచుతున్నట్లుగా దుర్గమ్మ దర్శనమిస్తుంది.

### శ్రీ మహిషాసుర మర్దనీదేవి ఆశ్వయుజ శుద్ధ నవమి, శనివారం




**అయిగిరినందని, నందితమోదిని,**
**విశ్వవినోదిని నందినుతే**
**గిరివరవింధ్య శిరోధినివాసిని, విష్ణువిలాసిని, జిష్ణునుతే**
**భగవతి హే శితికంఠ కుటుంబిని,**
**భూరికుటుంబిని భూరికృతే**
**జయజయ హే మహిషాసురమర్ధని రమ్యకపర్దిని శైలసుతే॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనీ దేవిగా అలంకరిస్తారు.

చండీసప్తశతిలో దుర్గాదేవి అష్టభుజలతో, దుష్టరాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి లోకోపకారం చేసిన ఘట్టం వర్ణితమైంది. సింహవాహినిగా రూపొందిన శక్తి వికటాట్టహాసంచేసి, మహిషాసురిడి సేనాపతులైన చిక్షరుడు, చాయరుడు, ఉదగ్రుడు, భాష్కలుడు, బిడాలుడు వంటి రాక్షసులందరినీ సంహరించింది. ఆతర్వత జరిగిన యుద్ధంలో ఆ దేవి అవలీలగా మహిషాసురుణ్ణి చంపి, అదే స్వరూపంతో కీలాద్రిమీద స్వయంభువైనది.

### రాజరాజేశ్వరీదేవి, ఆశ్వయుజ శుద్ధ దశమి, ఆదివారం




**అంబా శాంభవి చంద్రమౌళి**
**రబలా-పర్ణా ఉమా పార్వతీ**
**కాళీ హైమవతీ శివా త్రినయనీ కాత్యాయనీ భైరవీ**
**సావిత్రీ నవయవ్వనా శుభకరీ సామ్రాజ్య లక్ష్మీప్రదా**
**చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. రాజరాజేశ్వరీదేవి సింహాసనంపై ఆసీనురాలై వుంటుంది. షోడశ మహామంత్ర స్వరూపిణి,మహాత్రిపురసుందరి,శ్రీచక్ర అధిష్టానదేవత శ్రీ రాజరాజేశ్వరీదేవి. విజయదశమి అపరాజితాదేవి పేరు మీద ఏర్పడింది. విజయాన్ని సాధించింది కాబట్టి విజయ అని అంటారు. శ్రీ చక్ర అధిష్ఠాన దేవత శ్రీ లలితాదేవి రాజరాజేశ్వరీదేవి. పరమశాంతి స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ చెరకుగడ చేతితో పట్టుకొని దర్శనమిస్తుంది. మణిద్వీపంలో శ్రీపురంలోని చింతామణి గృహమధ్యస్థం ఆమె నివాసం సువర్ణ సింహాసనంమీద ఉంటుందని ప్రతీతి. ఈ విజయదశమినాడు అమ్మవారిని సేవిస్తే అన్నింటా విజయం సాధిస్తారు.



# ఈ కన్నీటికి కఠిన శిలలు కరిగాయి...

మనిషికి మాంసంతో తయారైన సుతిమెత్తటి హృదయం ఉంది, దానికి స్పందనలు ఉన్నాయి. అది ఎదుటివారితో సంభాషించగలదు. దాన్ని శిలా సమానం చేసి, లోహపు గుండులతో గుండెల్ని చీల్చి సాటి మనిషిని చంపాలని ఎవరు చెప్పారు ? ఒక దేహం నేలకు ఒరిగితే పసిగుడ్డుగా ఉన్నప్పటి నుంచి కంటికి రెప్పగా కాపాడుకొన్న తల్లిదండ్రులు చెట్టంత ఎదిగిన తమ పిల్లల శవాలు చూసి బ్రతికున్న శవాలుగా మారుతారు. ఉగ్రవాదం సవరించిన ఒక బుల్లెట్ ఒకరిని తీసుకెళ్లిందంటే ఒక ఇల్లాలు తన జీవిత కాలపు తోడును కోల్పోయినట్లే.. ఒక చిన్నారి తన తండ్రి లేకుండా బ్రతకాల్సిన దౌర్భాగ్యం దాపురించినట్లే.. ఎదుటివారిని చంపి ఎవరు ఏమి తీసుకెళతారు. **ఎవరి కక్షను ఎవరిపై తీర్చుకుంటారు ? మీకు చంపడం మాత్రమే తెలుసా ? ఇవన్నీ చిన్నారి జోహ్రా కన్నీటిధారల ప్రశ్నల పరంపరే..**

ఆగస్టు 28న కాశ్మీర్‌లోని అనంతనాగ్‌లో ఉగ్రవాదులకు పోలీసులకు మధ్య కాల్పులు జరిగాయి. దానిలో ఏఎస్‌ఐ అబ్దుల్ రషీద్‌కు తీవ్రగాయాలయ్యాయి. భద్రతాదళాలు ఆయన్ను హుటాహుటిన అనంతనాగ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, ఆయన మరణించారు. సైనిక లాంఛనాలతో ఆయన్ను ఇంటికి చేర్చినప్పుడు రషీద్ ప్రియాతిప్రియమైన కూతురు పెట్టిన కన్నీరు ప్రతిఒక్కరి గుండెను మెలితిప్పింది. ఆ ఆవేదన వర్ణనాతీతం. కఠిన శిలలు సైతం ఆమె కన్నీటిని చూసి తట్టుకోలేకపోయాయంటే అతిశయోక్తి కాదు.



ఈ చిన్నారిని తండ్రిలేకుండా జీవించమని శిక్షించడానికి ఆమె మీకు చేసిన ద్రోహం ఏమిటి ? ఇప్పటికైనా మీ కరకు గుండెలు మారతాయా ? ఉగ్రవాదమనో, తీవ్రవాదమనో మీరెంచుకున్న మార్గంలో మీరే సమిధలుగా మారినా మీ కుంటుంబాలదీ ఇదే తీరు. భార్య, పిల్లలు, అమ్మ,నాన్న తమ్ముడు, అన్నయ్య, చెల్లి, అక్క, నానమ్మ, తాతయ్యలు గుండెలు కన్నీటి సంద్రాలవుతాయి. మనకు మనమే చంపుకుంటూ చచ్చిపోవడం మొదలైతే ..హరికేన్లు,సునామీలు అవసరం లేదు. రక్తపాత ఏరుల్లో ,కుటుంబసభ్యుల కన్నీళ్లల్లో ఈ లోకం సమస్తం నశిస్తుంది. అయినా ఒకరికి ఒకరు తోడుగా ఉండాల్సిన సమయంలో కక్షలు కార్పణ్యాలు పెంచుకుని మారణహోమం సృష్టించుకోవడం మానవుడి బలహీనతా ? చాలు.. ఈ నరమేథం చాలు.. ఇకనైనా ఈ హింసాప్రవృత్తికి వీడ్కోలు పలుకుదాం.. ప్రాణానికి ప్రాణం సమాధానం కాదు.. విద్వేషాలకు చెక్‌పెట్టాల్సింది మానవత్వంతోనే ...ఒక్క క్షణం గుప్పెడంత గుండెను అనంత మేథస్సుతో అనుసంధానం చేసి చూడండి.. ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో మీకే తెలుస్తుంది.

జోహ్రా అంటే అందానికి ప్రతిరూపం.. అద్భుతమైన సౌందర్యం.. భూలోక స్వర్గం కాశ్మీర్‌లో ఇకపై అనేకమంది జోహ్రాల నవ్వులు విరబూయాలి. వాళ్లనాన్న ఇంటికి రాగానే చేతికి పండిన గోరింతాకును చూపాలి.. జోహ్రా కళ్లలోని ఆనందం వాళ్లనాన్న గుండెల్లో సుడులు తిరగాలి. కాశ్మీర్‌లోయలో నవ్వుల పువ్వులు ప్రతిధ్వనించాలి.

# భారతీయురాలి సత్తా

క్రీడలు



అనేక ఆటల్లో మహిళా క్రీడాకారులు అరకొర బట్టలు వేసుకొని కుర్రకారును వెర్రెక్కించే ప్రయత్నంచేస్తారు. క్రికెట్‌లో మాత్రం ఫ్యాంటు షర్టులతో నిండుగా ఉంటారు. ప్రపంచ టైటిల్‌కి పోటీపడ్డ మిథాల్‌రాజ్ జట్టుకు భారత్‌లో ఘనస్వాగతమే లభించింది. అంతే ఆమె వేశభాషల్లో చాలా మార్పు చోటుచేసుకుంది. దీంతో నెటిజన్లంతా ఆమె ఆహార్యంపై కామెంట్లతో విరుచుకు పడటంతో వెనక్కు తగ్గిందామే.. టెన్నిస్ క్రీడాకారులదీ ఇదే తీరు.. సానియా మీర్జా మీదైతే ఏకంగా ఒక సినిమా పాటే వచ్చేసింది.

ఇలాంటి సమయంలో ఆటకు ఇబ్బందంటూ కుంటిసాకులు చెప్పకుండా ఆటతీరులోనూ, ఆహార్యం లోనూ ఒక భారతీయులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.ఆమె మరెవరో కాదు.. దిగ్రేట్‌కాళీ (దిలీప్‌సింగ్) శిష్యురాలు కవిత.న్యూజిలాండ్‌కు చెందిన డకోటాకాయ్‌తో కుస్తీ పట్టింది. వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొని కాయ్‌తో తలపడి ఓడినప్పటికీ చుడీదార్ వేసుకొని నడుముకు దుపట్టాకట్టుకొని కాళ్లకు బూట్లతో తన ప్రత్యర్థిని పైకెత్తి పట్టుకున్న దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటివరకు ఈ యూట్యూబ్‌ను 50 లక్షల మందికి పైగా వీక్షించారు. వరల్డ్ రెజ్లింగ్ లో పాల్గొన్న తొలి భారతీయ యువతికన్నా భారతీయ వస్త్రధారణతో పోటీలో పాల్గొన్న అచ్చమైన భారతీయ మహిళగా కవిత ప్రశంసలు పొందుతున్నారు. ఆమె రెజ్లర్ మాత్రమే కాదు.. వెయిట్ లిఫ్టర్‌కూడా 2016లో జరిగిన దక్షిణాసియా క్రీడల్లో 75 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించారు. రెజ్లింగ్‌లో కూడా ఆమె విజయం సాధించి ఉంటే మరింత ఖుషీగా ఉండేది.. ఈనెల 20న ఆమె పుట్టిన రోజు మరిన్ని పతకాలు సాధించి దేశప్రతిష్టను ప్రపంచం నలుమూలకు చాటాలని కోరుతూ ఆమెకు హ్యాపీ బర్తడే చెబుదాం..

## డాలీ 2024 ఒలంపిక్స్‌కు రెడీ




విజయవాడకు చెందిన వండర్ కిడ్ చెరుకూరి డాలీ శివానీ రెండ ంప్రపంచ రికార్డులను స్వంతం చేసుకొని దేశానికి గర్వకారణం గా నిలిచింది. ఓల్గా ఆర్చరీ అకాడమీ వేదికగా, ఇండియా బుక్ ఆఫ్‌రికార్డు, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ అంతర్జాతీయ ఆర్చర్లు, క్రీడా సంఘాల సమక్షంలో శివానీ రికార్డులు నెలకొల్పింది. 11 నిమిషాల 19 సెకండ్లలో 104 బాణాలకు 103 లక్ష్యంపై సంధించి ప్రపంచంలో అత్యంత వేగంగా శరాలు సంధించిన ఆర్చర్‌గా నిలిచింది. 36 బాణాలను 12 సెట్లుగా 20 మీటర్ల లక్ష్యంపై 5 నిమిషాల 8 సెకండ్లలో సంధించి 360 పాయింట్లకు 290 పాయింట్లు సాధించి రికార్డు నమోదు చేసింది. రికార్డు కార్యక్రమం 8 సెకండ్లలో పూర్తయింది. అతి చిన్న వయస్సులో అత్యుత్తమ ప్రతిభ ఆధారంగా ఇండియాబుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి నీరజ్ చౌదరి తెలిపారు. వరల్డ్ ఆర్చరీ, ఇతర ప్రపంచ రికార్డు సంస్థలకు ఈ పోటీల నివేదికను పంపుతామని, దీంతో ప్రపంచరికార్డుల్లో నమోదవుతుందని, తండ్రి, ఏపీ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. 2024 ఒలంపిక్స్‌లో పాల్గొనేలక్ష్యంతో డాలీ సాధన చేస్తుందన్నారు.

## పేదరికాన్ని ఓడించి స్వర్ణపతకం సాధించిన చంద్రిక



గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన పవర్‌లిఫ్టర్ చంద్రిక కామెన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌లో బంగారు పతకం సాధించింది. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన చంద్రిక అమ్మమ్మ పార్వతమ్మ దగ్గరే పెరిగింది. ఒక చిన్న హోటల్ నడుపుతున్న ఆమె మనుమరాలిని ఆటల్లో ప్రోత్సహించడంతో రాష్ట్రం,దేశంలోజరిగిన పలు పోటీల్లో చంద్రికకు మొదటి స్థానం లభించింది. దీంతో దక్షిణాఫ్రికాలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొనే అవకాశం వచ్చింది.అయితే అక్కడికి వెళ్లేందుకు ఆర్థిక సమస్య ఎదురైంది. దీంతో పత్రికలద్వారా ఆమె విషయం తెలుసుకున్న దాతలు ఆమెకు వితరణ అందించడంతో కామన్వెల్త్ లో పాల్గొని స్వర్ణపతకంతో తిరిగి వచ్చింది.దీంతో రాజధాని ప్రాంతవాసులంతా ఆమెకు జేజేలు పలుకుతున్నారు.

## బ్యాంకాక్ లో భారీ ఫైట్స్ చేసేస్తోన్న పవన్!



త్రివిక్రమ్ .. పవన్ కాంబినేషన్లోని సినిమా ప్రస్తుతం బ్యాంకాక్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. కొన్ని రోజులుగా అక్కడ యాక్షన్ ఎపిసోడ్ ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం 7 యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయట. వాటిలో వున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ లో ఇది ఒకటని చెబుతున్నారు. ఈ యాక్షన్ సీన్ ప్రేక్షకులను ఉత్కంఠభరితులను చేసేదిలా ఉంటుందని అంటున్నారు. అక్కడ షూటింగ్ ముగియగానే ఈ సినిమా టీమ్ .. యూరప్ వెళ్లనుంది. అక్కడ మేజర్ షెడ్యూల్ ను ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో కీర్తి సురేశ్ .. అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయికలుగా నటిస్తున్నారు. గతంలో త్రివిక్రమ్ – పవన్ కాంబినేషన్లో వచ్చిన రెండు సినిమాలు సూపర్ హిట్ కావడంతో, సహజంగానే ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. సంక్రాంతి బరిలో ఈ సినిమా నిలవనుంది.

## అనసూయ లీడ్ రోల్‌లో మూవీ!

సినిమా



సోగ్గాడే చిన్ని నాయన సినిమాలో ఓ చిన్న క్యారెక్టర్ చేసి తన రెమ్యునరేషన్‌ని అమాంతం పెంచేసిన యాంకర్ అనసూయ.. ఆ కారణంగానే చాలా అవకాశాలను కోల్పోయిందనే టాక్ ఉంది. ప్రస్తుతం ఓ మూవీలో లీడ్ రోల్ చేయబోతున్నట్టు అనసూయ స్వయంగా తెలిపారు. ఆమె చేయబోతున్న మూవీ పేరు సచ్చింది రా గొర్రె. శ్రీనివాసరెడ్డి, రవిబాబు, టిల్లు వేణు తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఒగ్గు కథ స్టైల్లో తెరకెక్కనున్న ఈ మూవీలో నటించనుండటం తనకు చాలా ఆనందంగా ఉందని అనసూయ తెలిపారు. సోహం రాక్‌స్టార్, ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తుండగా.. శ్రీధర్ రెడ్డి యార్వా ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. సచ్చింది రా గొర్రె మూవీ టైటిల్ చూస్తే ఓ కామెడీ ఎంటర్ టైనర్‌గా తెలుస్తోంది.

# ‘స్వరాజ్యం’ అప్పగింతకు రంగం సిద్ధం



**రాజధాని వార్తలు, ప్రతినిధి విజయవాడ :** ఉదయం,సాయంత్రం సెలవు దినాల్లో పిల్లలకేరింతలతో, ఆటపాటలతో ఉండే స్వరాజ్యమైదానం త్వరలో విదేశీ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లనుంది. నగరం నడిబొడ్డున 20 ఎకరాల్లో ఉన్న స్వరాజ్య మైదానాన్ని సిటీ స్క్వేర్ పేరుతో చైనా కంపెనీకి కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల కిందట నిర్ణయించింది. అప్పట్లో వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర నిరసన వ్యక్తంకావడంతో ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గింది. ఇందుకోసం కొద్దినెలలుగా ఆనంద ఆదివారం పేరుతో పిల్లలను మైదానాన్నుంచి వేరు చేసి బందరురోడ్డుమీదే కార్యక్రమాలు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించింది. ఈనేపథ్యంలో స్వరాజ్యం అప్పగింతకు విజయవాడ నగరపాలక సంస్థ తీర్మానం చేసింది. ఈ మేరకు డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్) కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. వాస్తవానికి స్వరాజ్య మైదానం రిక్రియేషన్ జోన్‌లో ఉంది. అందువల్ల నిబంధనల ప్రకారం మైదానం ఉన్న 20 ఎకరాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు ఒకవేళ నిర్మాణాలు చేపట్టినా.. పౌరసంఘాలు కోర్టును ఆశ్రయించి అడ్డుకునే అవకాశం ఉంది. అందువల్ల ప్రభుత్వం స్వరాజ్య మైదానానికి అనుకుని బెజవాడ గోపాలరెడ్డి రోడ్డు వెంబడి ఆరు ఎకరాల్లో ఉన్న డీజీపీ క్యాంప్ ఆఫీస్, స్టేట్ గెస్ట్‌హౌస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల భవనాలు, రైతుబజార్‌ను కూడా సిటీ స్క్వేర్ కోసం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ ఆరు ఎకరాల్లో భవన నిర్మాణాలు చేపడతారని, స్వరాజ్య మైదానం ఇప్పటి మాదిరిగానే ఖాళీగా ఉంటుందని, అయితే అక్కడ పార్కులు, పిల్లలు ఆడుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ కౌన్సిల్ సమావేశంలో తెలిపారు.

సిటీ స్క్వేర్ ఏర్పాటుకు కోసం స్వరాజ్య మైదానానికి, స్టేట్ గెస్ట్‌హౌస్‌కు మధ్యలో ఉన్న బెజవాడ గోపాలరెడ్డి రోడ్డును రద్దు చేస్తూ కౌన్సిల్‌లో కమిషనర్ ప్రతిపాదించిన తీర్మానానికి పాలకపక్షం ఆమోదం తెలిపింది. దీంతో స్వరాజ్య మైదానం నుంచి స్టేట్ గెస్ట్‌హౌస్ వరకు 26 ఎకరాలను ఒకే స్థలంగా చూపించి విదేశీ కంపెనీలకు అప్పగిస్తారు. వాస్తవానికి గత నెల 9న జరిగిన కౌన్సిల్ సమావేశంలోనే కమిషనర్ చివరి నిమిషంలో ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. అప్పుడు మేయర్ కోనేరు శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేసి ప్రతిపాదనను తిరస్కరించారు. స్వరాజ్య మైదానంలో సిటీ స్క్వేర్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమని, వ్యతిరేకించవద్దని మేయర్‌తోపాటు కార్పొరేటర్లకు హితబోధ చేసినట్లు తెలిసింది. దీంతో నెలన్నరలోపే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి బెజవాడ గోపాలరెడ్డి రోడ్డును రద్దు చేస్తున్నట్లు తీర్మానం చేశారు. ఈ తీర్మానం ఆమోదం తెలిపే సమయంలో కొందరు టీడీపీ కార్పొరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేయగా మేయర్ కోనేరు శ్రీధర్ స్పందిస్తూ ‘మన ప్రభుత్వ నిర్ణయాన్ని మనం బలపరచాలి అని చెప్పడం గమనార్హం.

## జేకేసీ మాజీ ప్రిన్సిపల్ ఈదర భాస్కరరావుకు ఘననివాళి



Sri E. Bhaskara Rao, M.Sc.,
Period of Service: 24-6-1984 to 31-8-1993

**గుంటూరు :** ఎందరోవిదార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కళాశాల (జేకేసీ) మాజీ ప్రిన్సిపాల్ ఈదర భాస్కరరావు మృతికి పూర్వ, ప్రస్తుత విద్యార్థులు ఘన నివాళి అర్పించారు. ఎల్లప్పుడూ క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని ఆయన సహోధ్యాయులు, విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఈనెల 8న ఆయన మరణించడంతో విద్యా లోకం ఒక మహనీయుడిని కోల్పోయిందని కళాశాల యాజమాన్యం తెలిపింది.

ఈదర భాస్కరరావు 1935 ఆగస్టు 20న తెనాలిలో తండ్రి రామానుజయ్య, తల్లి నాగేంద్రమ్మ దంపతులకు జన్మించారు. గుంటూరు ఎ.సి. కళాశాలలో డిగ్రీ చదివారు.పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌ను 1958లో బి.ఆర్. కాలేజీలో చదివారు. తరువాత ఒకపది సంవత్సరాలు లెక్చరర్‌గా విజయవాడలోని లయోలా కళాశాలలో పనిచేసారు.తరువాత 1968లో గుంటూరులోని జేకేసీ కళాశాలలో బయాలజీ డిపార్టుమెంట్ హెడ్‌గా నియమితులయ్యారు. తరువాత 1984 లో కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. 1984–86 వరకు నాగార్జున యూనివర్సిటీ సెనెట్ మెంబరుగాను,1993లో ఎకడమిక్ సెనెట్ మెంబరుగా పనిచేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దిశానిర్దేశాలను చూపుతూ, ఉన్నత ప్రమాణాలను పాటింపచేయడం కళాశాలకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. విద్యావిధానాన్ని క్రమశిక్షణతో నిర్వహించడంతో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ ఎమాంగ్ యూత్ (ఎస్‌పీఐసీఎంఏసీఏవై)ను ఆయన ప్రారంభించి కళలను ప్రోత్సహించారు.

1989లో ఓల్డ్ బాయ్స్ అసోసియేషన్ స్థాపించడంలో కీలక పాత్ర వహించారు.కళాశాలకు వైభవాన్ని తెచ్చిపెట్టే సిల్వర్‌జూబ్లీ ఉత్సవాలు ఆయన ఆధ్వర్యంలోనే నిర్వహించారు.

**శ్రీనివాసరావు మెప్పు :** ప్రిన్సిపాల్‌గా ఆయన అందర్నీ సమానంగా చూస్తూ ప్రేమగా మందలించి మమ్మల్ని మంచిదారిలో పెట్టారన్నారు. జీవితంలో పైకి రావడానికి ఆయన నేర్పించిన క్రమశిక్షణే కారణమని పూర్వవిద్యార్థి శ్రీనివాసరావు తెలిపారు.

**హుస్సేన్ ఖాన్ :** ఆయన హయాంలోనే డిగ్రీలోని మూడేళ్లు అన్నేఉషారాణి మెమోరియల్ మెరిట్ స్కాలర్‌షిప్ అందుకున్నానని, బాగా చదువుకునే పేద విదార్థులకు ఆయన ప్రోత్సహించేవారని రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు.

# రోహింగ్యాలపై అమానుషం ఆపండి

**గుంటూరు(లక్ష్మీపురం) :** బర్మా దేశంలోని వాయువ్య రాష్ట్రమైన రఖీన్‌లో రోహింగ్యా ముస్లింలపై సైన్యం సాగిస్తున్న జాతి విద్వేష మారణకాండను నిలిపి వేయాలని ముస్లిం సంఘాల ఐక్యకార్యచరణ సమితి డిమాండ్‌చేసింది. గుంటూరు బీఆర్ స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. జమయతుల్ ఉలేమా, ఇస్లామిక్ జమాత్,ముస్లిం జేఏసీ, ముస్లిం హక్కుల పోరాట సమితి, పలు ముస్లిం సంఘాలతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా మాట్లాడుతూ బర్మాలో మారణకాండ సాగుతుంటే కేంద్రం ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### దాడిని ఖండించాలి– నేషనల్ ముస్లిం కమిటి

**గుడివాడ :** బర్మాలో ముస్లింలపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు ఖండించాలని నేషనల్ ముస్లిం కమీటీ గుడివాడ శాఖ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ముబారక్ సెంటర్ నుంచి ఆర్టీఓ కార్యాలయం వరకూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అత్యంత కిరాతకంగా బర్మాలో సైన్యం ముస్లింలపై ఏడు రకాల దాడులు చేసిందని, మహిళలను మానభంగం చేసి, బహిరంగంగా కిరోసిన్ పోసి తగలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు కల్పించుకుని ఈ మానవిధ్వంసాన్ని ఆపాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న ముస్లీం పెద్దలు, కమిటీలు పాల్గొన్నాయి.

### భారీగా తరలి వచ్చిన మహిళలు

పార్టీలకతీతంగా జరిగిన ఈ ర్యాలీలో పెద్దఎత్తున ముస్లిం మహిళలు పాల్గొన్నారు గుడివాడ మండలం మల్లాయిపాలెం సర్పంచ్ సాబేరుల్లా బేగ్ నేతృత్వంలో ర్యాలీలో పాల్గొన్నారు.

### అనంతలో భారీ శాంతి ర్యాలీ

**అనంతపురం :** మయన్మార్‌లో రోహింగ్యాలపై మారణ ఆపాలని, దీనిపై ప్రధాని మోడీ, భారత ప్రభుత్వం వెంటనే స్పందించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. మయన్మార్‌లో రోహింగ్యాలపై హత్యాకాండను నిరసిస్తూ శాంతికమిటీ అధ్వర్యంలో అనంత పురంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కృష్ణ కళామందిర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. సీపీఐ, సీపీఎం, ఎస్ యూసీఐ, వైసీపీవివిధ ప్రజా సంఘాలు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ముస్లింలు ర్యాలీలో పాల్గొన్నారు. ముస్లిం మహిళలు ర్యాలీలో పాల్గొనడం విశేషం. మయన్మార్‌లో రోహింగ్యాలపై నరమేధం ఆపాలని, మయన్మార్ ముస్లిం శరణార్థులను ఆదుకోవాలని ప్లకార్డులు పట్టుకుని నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18